ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 17 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 08




తొలి కార్పొరేటర్లు చరిత్రలో నిలిచిపోయేలా పని చేయాలి




# విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

విద్యకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించాలి

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

నూతన విద్యా విధానం పునఃసమీక్ష

వికసిత్ భారత్ సంకల్ప బిల్లును ఉపసంహరణ చేయాలి

ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేపడుతామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా 24వ మహాసభలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్వేతారణ పతాకాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఎగురవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అంగట్లో సరుకు గా మార్చి పేదవాడికి అందని ద్రాక్షలాగా చేశాయని చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వ విద్య పతనం అయ్యే పరిస్థితికి వచ్చిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం వల్ల పేదవాడికి నష్టం జరుగుతుందన్నారు.లౌకికవాద దేశంలో విద్యను కాషాయికరణ చేయడం సమంజసం కాదని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ సంకల్ప అదిస్టాన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బడ్జెట్లో విద్యకి కేంద్ర ప్రభుత్వం పది శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ నాయకులు పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమరశీల పోరాటాలు నిర్వహించాలని,పేద విద్యార్థులకు న్యాయం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు సభాధ్యక్షులుగా వహించారు.ఈమహాసభలో సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీ కృష్ణ,మాజీ కార్యదర్శులు పొదిళ్ల శీనిహస్,పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా యాదయ్య,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్ బాబు,జిల్లా కమిటీ సభ్యులు శైలజ,శివ,వినయ్,విప్లవ్,ఉదయ్,పరమేష్, శ్రీకాంత్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.






## కొత్తగూడెం స్ఫూర్తితో జిల్లాలో ఎర్రజెండా ఎగరేద్దాం

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కొత్తగూడెం స్ఫూర్తితో సూర్యాపేట జిల్లాలో రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగురవేయడం ఖాయమని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనం ముందు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బట్టి ప్రజలు సిపిఐని కోరుకుంటున్నారని దానికి నిదర్శనం కొత్తగూడెం కార్పోరేషన్‌లో ఏ పార్టీలతో పొత్తు లేకుండా సిపిఐ ఒంటరిగా పోరాటం చేసి 60 సీట్లకు గాను 23 సీట్లు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఏర్పడిందన్నారు. దానిని గుర్తించి అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెంలో మేయర్ ఎన్నికలకు సిపిఐకి సంపూర్ణ మద్ధతును తెలియజేసిందని ఈ గెలుపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజూర్‌నగర్ మున్సిపాలిటిలలో సిపిఐ కౌన్సిలర్లుగా కోదాడ నుంచి కాటం రాజును, హుజూర్‌నగర్ నుంచి చెనగాని సైదులు గెలిపించుకొని దాని పట్టు నిలుపుకున్నదన్నారు. ప్రత్యర్థి పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఓటర్లకు లక్షలాది రూపాయలను పంచినప్పటికి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతోనే సిపిఐ ఉన్నందు వల్ల ప్రజలు డబ్బుకు, కులానికి, మతానికి లొంగకుండా సిపిఐ పార్టీకి ఓటువేసి గెలిపించారన్నారు. సూర్యాపేట జిల్లాలో కూడా సిపిఐ ప్రజల నాలుకలో నిత్యం ఉంటూ అనేక పోరాటాలు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఎడెల్లి శ్రీకాంత్, దేశగాని హేమలత పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ల పాలన నుండి... ఏడాది తరువాత ఏలుబడిలోకి...

మున్సిపాలిటీలలో కొలువుదీరిన నూతన పాలకవర్గాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** జనవరి 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల పాలకవర్గం పదవీకాలం 26 జనవరి 2025లో ముగిసింది. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం ఆయా మున్సిపాలిటిలకు స్పెషల్ ఆఫీసర్లను నియామకం చేసింది. మున్సిపాలిటిల్లో వారే పాలన సాగిస్తున్నారు. ఎన్నికల కమీషన్ మున్సిపాలిటిలకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం, 13న ఫలితాలు వెల్లడి, సోమవారం నూతన పాలక వర్గాల ప్రమాణస్వీకారం చకచక జరిగాయి. దీంతో ఏడాది తరువాత నూతన వర్గాలు కొలువుధీరాయి. సూర్యాపేట జిల్లాలో మొత్తం 5 మున్సిపాలిటిలు ఉన్నాయి. ఇందులో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటిల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుపొందడంతో చైర్మన్ పీఠాలు హస్తగతమయ్యాయి. కేవలం తిరుమలగిరి మున్సిపాలిటి మాత్రమే ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ వశమైంది. సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా ఎన్నిక కాగా, కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్‌పర్సన్‌గా దేవురపల్లి మల్లేశ్వరి, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా దొంతగాని శ్రీను గౌడ్, వైస్ చైర్మన్‌గా తన్నీరు మల్లికార్జున్, నేరేడుచర్ల మునిస్పల్ చైర్మన్‌గా కొనతం చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా నూకల సందీప్ రెడ్డి, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా ఏల్సోజు గోవిందమ్మ ఎన్నిక కాగా ఎన్నికల అధికారులు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఏడాది తరువాత నూతన పాలక వర్గాలు ఏర్పడడంతో గత కొంతకాలంగా ఆయా మున్సిపాలిటిల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.



## దివ్యాంగ మానసిక వికలాంగులకు శిక్షణ

**ప్రజాపక్షం/మోటకొండూర్** : యువ ఆర్గనైజేషన్, అనసూర్య ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంక్ సహకారంతో 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల దివ్యాంగ మానసిక వికలాంగులకు వ్యాపార వృద్ధి మరియు నైపుణ్య శిక్షణ కార్యక్రమం 10 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అనసూర్య ఫౌండేషన్ చైర్మన్ బోలగానీ నరేష్ గౌడ్ తెలిపారు. మోటకొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ జిల్లా నాయకులు అనంతుల ఎల్లారెడ్డి, యువ ఆర్గనైజేషన్ ప్రతినిధి కరుణాకర్, జంపాల నాగచందర్, గట్టికొప్పుల శ్రీధర్, పల్లపు వెంకటేష్, కళ్యాణ్ బాబు,శీలా యాదయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## షాపులో లేని యూరియా యాపులో ఎలా దొరుకుతుంది?

**ప్రజాపక్షం/రామన్నపేట** : రైతులకు యూరియా మొబైల్ యాప్‌లో కాకుండా ఎరువుల షాపులో అందుబాటులో ఉంచి యూరియా కొరత నివారించి రైతుల సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరెళ్ళ నరసింహచారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండలంలో యూరియా కొరత ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోదరుడు సంజీవ రెడ్డి ఇటీవల మరణించడంతో సోమవారం వారి నివాసానికి వెళ్ళి వారి చిత్రపటానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, గుజ్జ యుగేందర్ రావు, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/చింతలపాలెం** : స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, కోదాడ వారి సేవలు అభినందనీయమని దొండపాడు సర్పంచ్ చెన్నకేసి వెంకయ్య యాదవ్ అన్నారు. గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే సూక్తి ప్రకారం ప్రతి ఒక్కరికి కళ్లు ముఖ్యమని, కళ్లు ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు. 200 మందిని పరీక్షించి 80 మందికి కంటికి సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలుపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ట్రస్ట్ సభ్యులు బొగ్గారపు రామ్మూర్తి, కాళింగ వెంకటేశ్వర్లు, ప్రవీణ రాజశేఖర్, కిట్టు పాల్గొన్నారు.

## రాచకొండను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలం రాచకొండ గ్రామంలో రాచకొండ పర్యాటక ఉత్సవాలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చారిత్రక శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల క్రితమే ఒక రాజ్యానికి రాజధాని కేంద్రంగా వెలసిల్లిందని ఈ ప్రాంతమంతా నాటి నుండే శైవ క్షేత్రాలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని గుర్తు చేశారు. శైవం విరాజిల్లిన ఈ ప్రాంతంలో నాటి చారిత్రక ఆధ్యాత్మిక శోభను మళ్లీ తిరిగి తీసుకురావడానికి నా సాయశక్తులా కృషి చేస్తానన్నారు. రాబోయే కాలంలో రాచకొండ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీను నాయక్, మాజీ ఎంపీపీలు బుజ్జి నాయక్, గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ప్రజా ప్రతినిధులు బిక్షపతి నాయక్, బాలకృష్ణ, సర్పంచులు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ స్థానికులకే ఇవ్వాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : మున్సిపల్ బత్తుల వాణి విప్లవ్ కే మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ ప్రజలు ఆందోళనకు దిగారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ప్రజలు నినాదాలు చేస్తూ తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. స్థానిక సమస్యలు తెలిసిన వారే ప్రజల సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం చూపగలరని బయట ప్రాంతాల వారిని తీసుకురావడం వల్ల అభివృద్ధి పనులు మందగిస్తాయని పేర్కొన్నారు. గతంలో స్థానికేతర్ల కారణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యమైనట్లు ఆరోపించారు. మున్సిపాలిటీలో చైర్మన్ పదవి విషయంలో పార్టీలు ప్రజాప్రయాయాన్ని గౌరవించాలని స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరమైతే మరింత తీవ్ర ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఆందోళన శాంతియుతంగా కొన సాగగా పరిస్థితిని పోలీసులు పర్యవేక్షించారు. స్థానికుల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీలు నిర్ణయం తీసుకుంటారా లేదా అనే విషయం ఆసక్తిగా మారింది.

చైర్మన్ పదవి బత్తుల వాణి ఇస్తానని చెప్పి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మోసం చేశారని వాణి మద్దతుదారులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

మున్సిపల్ చైర్మన్, ఉప చైర్మన్‌లు ఎన్నిక

మున్సిపల్ చైర్మన్‌గా మొగుదాల పావని రమేష్ గౌడ్‌ను 9వ వార్డు నుండి గెలిచిన అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. 11వ వార్డు నుండి గెలుపొందిన అభ్యర్థి గోశిక వినయ్‌లను ఉప చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మున్సిపల్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## మార్కండేయుడు మృత్యుంజయుడు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : శివానుగ్రహంతో మార్కండేయుడు మృత్యుంజయుడిగా చిరస్థాయిగా నిలిచాడని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి తెలిపారు. సంస్థాన్ నారాయణపురానికి చెందిన ఇమ్మడి నాగేష్ సంకలనం చేసిన 'శ్రీ భక్త మార్కండేయ చరిత్ర_ భావన ఋషి భద్రవతుల కళ్యాణం' పుస్తకాన్ని ఆయన చేతుల మీదుగా ఆదివారం రాత్రి స్థానిక శ్రీ మార్కండేయ దేవాలయంలో ఆవిష్కరించి ప్రసంగించారు. శ్రీ మార్కండేయుడిలా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. శ్రీ భావన ఋషి ఆ కాలంలోనే వస్త్రాన్ని మగ్గంపై నేసి ప్రజలకు అందించారని తెలిపారు. శ్రీ మార్కండేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు, ఉపాధ్యక్షుడు చెరుపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి మాకం శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాసులు, కోశాధికారి ఏలే నరసింహ, కమిటీ సభ్యులు, పద్మశాలి భక్త బృందం పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్ పర్సన్ సుధాబాలుకు అభినందనలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జనరల్ స్థానమైన మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అభినందనలు తెలిపారు. సోమవారం మున్సిపల్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుకూరి సుధాబాలును కార్యాలయంలో ఆయన కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్న మాటకు కట్టుబడి మిర్యాలగూడ మున్సిపల్ జనరల్ మహిళకు రిజర్వ్ అయిన దానిని బీసీలకు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డికి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇది బీసీల విజయమని అన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్, దొనేటి శేఖర్, ఎస్పీ.నాయుడు, రాంబాబు, కొత్త వెంకట్, దుర్గయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని భువనగిరి ఏరియా హాస్పిటల్ ముందు అఖిలపక్ష నాయకులు ధర్నా చేశారు. అఖిలపక్ష నాయకులు తదనంతరం విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది, ప్రభుత్వం నుంచి రెండు కోట్ల ఎక్స్రేషియా, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యార్థి ఆకాష్ మృతికి కారకులైన అధికారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబ సభ్యులు, నకిరేకల్ మాజీ చిరుమర్తి లింగయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాం దేవ్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మొదటి కౌన్సిల్లోనే కంటతడి పెట్టిన మహిళా కౌన్సిలర్...

### చైర్ పర్సన్ పదవి ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వకపోవడంతో ఆవేదన..



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : మొట్ట మొదటి కౌన్సిల్ సమావేశంలోనే నూతన కౌన్సిలర్ కంటతడి పెట్టుకున్న ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో సోమవారం చోటుచేసుకుంది. మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన కౌన్సిలర్లకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ గంజి శ్రీవాణి గెలుపొందారు. మొదటి నుండి చైర్ పర్సన్ పదవి ఇస్తానని మాట ఇచ్చి ఇప్పుడు 35వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన తంగెళ్ళపల్లి శ్రీవాణిని ఎన్నుకోవడంపై గంజి శ్రీవాణి నిండు కౌన్సిల్లోనే కంటతడి పెట్టుకున్నారు. జనరల్ స్థానంలో కూడా రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం ఎందుకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి నుండి 11వ వార్డు కౌన్సిలర్ గంజి శ్రీవాణి కే అధ్యక్ష పీఠం అని ప్రచారం జరిగిన చివరి నిమిషంలో అంచనాలు అన్ని తారుమారయ్యాయి.

## కంపచెట్ల తొలగింపు

**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పరిధిలోని వెల్లంకి నుండి రామన్నపేట వెళ్లే దారిలో రోడ్డుకి ఇరువైపుల ఉన్నటువంటి కంపచెట్లను గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇడం రాధా శ్రీనివాస్ డోజర్ సహాయముతో తొలగింపజేసి పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి రోడ్లపై చెత్త చెదారం లేకుండా శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్లకు అభినందన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన 14 మంది వార్డు కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థలు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బయలుదేరిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు. నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిర్లు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. వార్డుల్లో ఎప్పటికప్పుడు పర్యటించాలని సూచించారు. వార్డుల సమగ్ర అభివృద్ధితోపాటు ప్రజలకు పారదర్శక పాలన అందించాలని కోరారు.





## చిన్నారికి ఆశీర్వాదం

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ రేవతి దంపతుల చిన్న కుమార్తె మేడి అవంతిక జన్మదిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ చిన్నారిని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, కూనూరు మహేష్ గౌడ్, మేడి కృష్ణ, మేడి మచ్చగిరి, మేడి ముఖేష్, చింతల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండ పార్టీ జెండా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్యకర్తలకు అండగా పార్టీ జెండా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ భరోసా ఇచ్చారు. ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, కార్యకర్తలు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడి వైద్య సేవలు అనంతరం కోలుకుంటున్న పార్టీ కార్యకర్తలు జమీర్, మస్తాన్‌లను సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో దాడులకు పాల్పడ్డారని అన్నారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్యకర్తలకు సూచించారు. దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## నెగ్గిన బిసి వాదం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ జనరల్ మహిళా కావడంతో మొదటి నుంచి నూకల కవిత వేణుగోపాల్‌రెడ్డి, గుడిపాటి శిరీష నవీన్‌ల మధ్య పోటీ ఉండగా అనూహ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరి సుధాబాలు తమ సామాజిక వర్గానికి ఇవ్వాలంటూ మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బీసీ వాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. బీసీ సామాజిక వర్గానికి చైర్ పర్సన్ ఇవ్వకపోతే తామందరం వెళ్లిపోతామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి చెప్పడంతో చేసేదేమి లేక బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరి సుధాబాలును చైర్ పర్సన్‌గా ఎన్నుకున్నారు. మొదటి నుంచి బీసీ వాదంతో మున్సిపల్ చైర్ పర్సన్ కోసం కష్టపడిన సామాజికవర్గం ఎట్టకేలకు తన పంతాన్ని నెగ్గించుకోవడంతో పట్టణంలో సంబురాలు చేసుకున్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ షురూ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రైతు వేదికలో 9 గ్రామాల పరిధిలోని 86 మంది వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణను ఎంపీడీఓ మునయ్య ప్రారంభించారు. గ్రామ పరిపాలనపై అవగాహన కల్పించే ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎంపీవో రవికుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌గా జెల్ల ధనమ్మ ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో 4 వ వార్డు నుండి గెలుపొందిన సిపిఐ కౌన్సిలర్ జెల్ల ధనమ్మ శ్రీనివాస్ సోమవారం కౌన్సిలర్‌గా పదవి ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా ఎన్నికల సహాయ అధికారి ,చండూరు ఆర్డీఓ శ్రీదేవి జెల్ల ధనమ్మశ్రీనివాస్ చే కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సహకారంతో మున్సిపాలిటీలోని 4 వార్డుకు అధికంగా అభివృద్ధి నిధులు తీసుకొచ్చి వార్డులోని సమస్యల పరిష్కారం కోసం కృషి



చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న , అంగడిపేట శాఖ కార్యదర్శి అందిర్ల పరమేష , దోటి యాదయ్య, చెరుకు లింగస్వామి , పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపల్ చైర్మన్‌గా కోడి శ్రీనివాసులు

### వైస్ చైర్మన్‌గా భూతరాజు దశరథ





**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపల్ చైర్మన్‌గా కోడి శ్రీనివాసులు ,వైస్ చైర్మన్‌గా భూతరాజు దశరథ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మున్సిపాలిటీలో ఉన్న మొత్తం 10 వార్డులకు చెందిన కౌనిలర్లు మొదటగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నిర్వహించిన చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా చైర్మన్ కు 6 వార్డు కౌన్సిలర్ కోడి శ్రీనివాసులు (కాంగ్రేస్) నామినేషన్ ఒక్కటే రావడంతో చైర్మన్‌గా కోడి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి చండూరు ఆర్డీఓ శ్రీదేవి ప్రకటించారు. అదే విధంగా వైస్ చైర్మన్‌కు 8వ వార్డుకు చెందిన కౌన్సిలర్ భూతరాజు దశరథ (కాంగ్రేస్) నామినేషన్ ఒక్కటే రావడంతో వైస్ చైర్మన్‌గా భూతరాజు దశరథ ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగిందని ఆర్డీఓ శ్రీదేవి ప్రకటించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌గా కోడి శ్రీనివాసులు , వైస్ చైర్మన్‌గా భూతరాజు ధశరథ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి , ఆర్డీఓ శ్రీదేవి, మున్సిపల్ కమీషనర్ మల్లేశం , ఎన్నికల అధికారి ఎం. వెంకటేశ్వర్లు పాల్గొనగా సిఐ ఆదిరెడ్డి ,ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

## గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి విడుత గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం సోమవారం చండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రారంభమైంది. ఈ సమావేశాన్ని ముఖ్య అతిథిగా ఎంపిడిఓ యాదగిరి హాజరై మాట్లాడుతూ చండూరు మండలంలో మొదటి విడుతగా 9 గ్రామ పంచాయితీలకు చెందిన గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ , వార్డు సభ్యులకు సోమవారం నుండి శుక్రవారం వరకు 5 రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందని దీనిని ప్రతి వార్డు సభ్యుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ యాక్ట్ 2018 ముఖ్యాంశాలు , పంచాయితీ విధులు , గ్రామ



సభలు, సమావేశాలు ,పారిశుధ్యం నిర్వాహణ, వన మహోత్సవం, వీధి దీపాల నిర్వహణ, రక్షిత మంచి నీటి నిర్వహన, గ్రామ పంచాయితీ ఆదాయ వ్యవహారాలు, గ్రామ పంచాయితీ సామాజిక తనిఖీ, ఉపాధి హామీ పథకం పని తీరు , జనన ,మరణ, వివాహ నమోదు గ్రామ పంచాయితీ రికార్డుల నిర్వాహణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షకులు సంధ్య , రాజేందర్ రెడ్డి, గీతాంజలి, శ్రీకాంత్ , ఎంపిఓ కోటయ్య , గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపల్ కౌన్సిలర్ల పదవి ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన 10మంది వార్డు కౌన్సిలర్లు సోమవారం చండూరు మున్సిపాలిటి కౌన్సిల్ హాల్‌లో పదవి ప్రమాణ స్వీకారం చేశారు.జిల్లా ఎన్నికల సహాయ అధికారి ,చండూరు ఆర్డీఓ శ్రీదేవి 10మంది వార్డు కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తెలుగు అక్షరమాల ప్రకారం మొదటగా 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్ , 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాత జనార్ధన్ , 6వ వార్డు కౌన్సిలర్ కోడి శ్రీనివాసులు , 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మావెంకన్న, 5వ వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మశ్రీను , 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజ కుమారి చంద్రశేఖర్ , 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక



వాసు, 8వ వార్డు కౌన్సిలర్ భూతరాజు దశరథ , చివరగా 3 వార్డు కౌన్సిలర్ సామ సుజాత యాదవ రెడ్డి చే పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మల్లేశం , ఎన్నికల అధికారి ఎం. వెంకటేశ్వర్లు , చండూరు సిఐ ఆదిరెడ్డి , ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తును నిర్వహించారు.

## బిసి మున్సిపల్ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్‌గా , వైస్ చైర్మన్‌గా, కార్పోరేటర్లుగా మున్సిపాలిటి చైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లుగా నియమితులైన బీసీ ప్రజా ప్రతినిధులకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో మొదలైన బీసీ ఉద్యమం తొలిమెట్టుగా ఈ విజయాలను స్వీకరించాలని ఇదే స్పూర్తితో రాజకీయ, ఉద్యోగ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మల్యాల గ్రామ పంచాయతీ పరిధిలో మినీ ఎయిమ్స్‌కు ఆరు ఎకరాల స్థలాన్ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మల్యాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 199లో మంజూరు అయినదని దీనితో మండలంలోని బీద ప్రజల కల నెరవేరిందని భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మినీ ఎయిమ్స్ ఏర్పాటు చేయడంతో మండల బీద ప్రజల మెరుగైన వైద్యం లభిస్తుందని పేద ప్రజలు కార్పొరేటర్ హాస్పటల్ కు వెళ్లే అవసరం ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మరి ఆగం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సాదుల ప్రవీణ్, దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులు సుపరిపాలన అందించి ప్రజల మన్ననలు గెలుచుకోవాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు బెలిదె వీరప్రతాప్ అన్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చిలుకూరి సుభాబాలు, గుడిపాటి శిరీషలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పురపాలక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో తాము మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం హర్షణీయమన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సేవాతత్వాన్ని, ఓర్పును అలవరుచుకోని ప్రజలతో మమేకం కావాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు నంగునూరి వెంకటేశ్వర్లు, బెలిదె గిరి, శ్రీనివాస్, రేఖారాణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ నుండి చైర్మన్‌గా పందిరి గీత

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన పందిరి గీత తాజా కౌన్సిలర్‌గా పని చేసిన అనుభవం ఉంది. గత మున్సిపల్ కౌన్సిల్‌లో 6వ వార్డు నుండి కౌన్సిలర్‌గా గెలిచి పూర్తి స్థాయిలో పనిచేయడం జరిగింది. కాగా నేడు ఆమె 12వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్‌గా నిలబడి విజయం సాధించి జనరల్ మహిళ రిజర్వ్ స్థానంలో చైర్మన్ పీఠాన్ని ఏకగ్రీవంగా చేజిక్కించుకుని ప్రమాణ స్వీకారం చేశారు.





**నాడు సర్పంచ్... నేడు వైస్ చైర్మన్:** వైస్ చైర్మన్‌గా ఎన్నికైన గుండెబోయిన శ్రీలక్ష్మి కి గతంలో చిట్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2021 వరకు గ్రామ పంచాయతీగా ఉన్న చిట్యాలకు ఆమె సర్పంచ్‌గా విధులను నిర్వర్తించారు. నేడు ఆమె 5వ వార్డులో కౌన్సిలర్‌గా గెలుపొంది వైస్ చైర్మన్ పదవిని పొంది నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

## హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపాలిటిలోని 28 వార్డుల అభివృద్ధే తమ ధ్యేయమని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా దొంతగానిశ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా తన్నీరు మల్లికార్జున్‌రావు, కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించగా తొంతగాని శ్రీనివాసగౌడ్‌ను, తన్నీరు మల్లి ఖార్జున్‌రావు ప్రతిపాదించగా 23వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల బలపర్చారు. అలాగే మల్లికార్జున్‌రావు వైస్ చైర్మన్‌గా 28వ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్ ప్రతిపాదించగా 27వ వార్డు కౌన్సిలర్ తండు ప్రసాద్ బలపర్చారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ వాసులకు మౌళిక సదుపాయల కల్పన లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు.



## సేవాలాల్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని బంజారా నాయకులు ఆదివారం వైభవంగా నిర్వహించారు. సేవాలాల్ మందిరం నుంచి చౌరస్తా వరకు టపాసులు పేల్చుతూ భారీ ర్యాలీ చేపట్టారు.ఈసందర్భంగా సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ సేవాలాల్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు.కార్యక్రమంలో కొండూరు సర్పంచ్ సీతారాం నాయక్,బంజారా నేతలు,తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం స్వామివారికి పూజారులు రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. అనంతరం పగడాల సాలమ్మ, ఎట్టయ్య దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. ఈవేడుకల్లో సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్,విజయ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తానేదారిపల్లిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘం భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహ ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు వెంకటేశం,పంచాయతీ కార్యదర్శి నజీరా,ఫీల్డ్ అసిస్టెంట్ సల్వోజ్ యాదయ్య,వార్డు మెంబర్లు లపంగి మహేందర్,డబ్బు యాదయ్య పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణంలోని పాత ఊరులో నెలకొన్న శ్రీ అర్ధ నారేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పరమ శివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వైస్ చైర్మకు సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ నూతనంగా వైస్ చైర్మన్‌గా ఎన్నికైన భూతరాజు దశరథను జిల్లా ఎన్నికల సహాయ అధికారి చండూరు ఆర్డీఓ శ్రీదేవి మర్యాదపూర్వరంగా శాలువాతో సన్మానించి పూలబోకేను అందజేశారు. మున్సిపల్ కమీషనర్ మల్లేశం , ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిలర్లు తోడ్పడాలి

: ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్‌గా ఎన్నికైన మానస స్వర్ణ, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన గొడవర్తి రాజా ప్రసాద్ ఇతర కౌన్సిలర్లతో ఎమ్మెల్యే స్థానిక విజయ్ విహార అతిథి గృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి మాట్లాడుతూ గత రెండేళ్లుగా నందికొండ మున్సిపాలిటీని ఏ విధంగా అయితే అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేశామో,అదే ఉత్సాహంతో నూతన కౌన్సిలర్లు కూడా ప్రజల అభిమతం మేరకు పనిచేయాలని పిలుపునిచ్చారు.గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ప్రజలు అత్యధిక మెజారిటీని ఇచ్చి తమపై నమ్మకాన్ని ఉంచారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో వచ్చిన3,400 పైచిలుకు మెజారిటీతో ఆగిపోకుండా,వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి 4,000 మెజారిటీని లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు.

## నందికొండ మున్సిపాలిటీలో నూతన అధ్యాయం

### పరోక్ష పోరులో కాంగ్రెస్ ఏకగ్రీవం..
### హస్తం ఖాతాలో కీలక పదవులు..
### చైర్ పర్సన్‌గా మానస స్వర్ణ , వైస్ చైర్మన్‌గా గోడవర్తి రాజా ప్రసాద్




**ప్రజాపక్షం/నందికొండ:** ప్రజల తీర్పు స్పష్టమైంది నాయకత్వం నిర్ణయమైంది. రెండు రోజులుగా కొనసాగిన ఉత్కంఠకు సోమవారం ముగింపు పలుకుతూ నందికొండ మున్సిపాలిటీలో కొత్త చరిత్ర ఆవిష్కృతమైంది.12 స్థానాలకు గాను11స్థానాలను గెలుచుకుని తిరుగులేని ఆధిక్యం సాధించిన కాంగ్రెస్ పార్టీ,చైర్‌పర్సన్,వైస్ చైర్మన్ పదవులను ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది.ముందుగా నందికొండ స్పెషల్ ఆఫీసర్ వై. విజయేందర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం పరోక్ష పద్ధతిలో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్‌కు చెందిన11 మంది కౌన్సిలర్లు ఏకమై మానస స్వర్ణను చైర్‌పర్సన్‌గా,గోడవర్తి రాజప్రసాద్‌ను వైస్ చైర్మన్‌గా సమర్థిస్తూ చేయి పైకెత్తారు. విద్యావంతురాలైన ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన మానస స్వర్ణ చైర్ పర్సన్ పీఠాన్ని అధిష్టించడం నందికొండలో కొత్త ఆశలను నింపింది. సాధారణ కుటుంబం నుంచి ప్రజా సేవ పట్ల నిబద్ధతతో ఎదిగిన ఆమెకు ఈ బాధ్యతలు రావడం మహిళా నాయకత్వానికి ఒక మైలురాయిగా నిలిచింది. మరోవైపు కమ్మ సామాజిక వర్గానికి చెందిన గోడవర్తి రాజప్రసాద్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ వై. విజయేందర్ రెడ్డి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నియామక పత్రాలు అందజేశారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా పారదర్శక పాలన అందిస్తామని నూతన నాయకత్వం స్పష్టం చేసింది.

## మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అప్రజాస్వామికం

### బిజెపి కౌన్సిలర్ల వాకౌట్
### కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను ఎండగట్టిన కర్రె మాధవి, రాధ



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఉత్కంఠకు దారితీశాయి. మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియ అప్రజాస్వామికంగా సాగిందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం నుండి బయటకు వచ్చారు. (వాకౌట్ చేశారు) ముందుగా, బీజేపీ తరపున గెలుపొందిన 1వ వార్డు కౌన్సిలర్ బోడ రాధ, 6వ వార్డు కౌన్సిలర్ కర్రె మాధవిలకు పట్టణ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు.

మున్సిపల్ ఆఫీసులో ప్రమాణ స్వీకారం పూర్తి చేసిన అనంతరం, చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై బీజేపీ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు అనైతికంగా గెలిచిన వ్యక్తిని మున్సిపల్ చైర్మన్ చేయడం అప్రజాస్వామికం. పదో వార్డును ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై ప్రజల ఓటు హక్కును కాలరాశాయి. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే. కర్రె మాధవి (6వ వార్డు), బోడ రాధ (1వ వార్డు)

ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని, కేవలం తమ వార్డులకే పరిమితం కాకుండా యాదగిరిగుట్ట పట్టణ ప్రజలందరి సమస్యల పరిష్కారం కోసం అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు శ్యామ్, ప్రధాన కార్యదర్శులు జెల్ల భాను చందర్, మందోజు నరేష్, నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, లెంకలపల్లి శ్రీనివాస్, రంగ సత్యం పాల్గొన్నారు.

## నూతన చైర్మన్ కోడి శ్రీనివాసులుకు సన్మానం




**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ కోడి శ్రీనివాసులును జిల్లా ఎన్నికల సహాయ అధికారి, చండూరు ఆర్డీఓ శ్రీదేవి మర్యదపూర్వకంగా సన్మానించి పలూబోకేను అందజేశారు. ఈసందర్భంగా ఆర్డీఓ శ్రీదేవి మాట్లాడుతూ అనేక సమస్యలు ఉన్న చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేయాలని పాలక వర్గం సభ్యులను, మున్సిపల్ చైర్మన్ ను కోరారు.



## ప్రపంచ పర్యాటక కేంద్రంగా మార్చి చేనేత పరిశ్రమ వైభవానికి కృషి


**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రపంచ పర్యాటక కేంద్రంగా మార్చి చేనేత పరిశ్రమ సంపూర్ణ వైభవానికి కృషిచేసి అన్ని వర్గాల ప్రజల మేలుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. పోచంపల్లి పురపాలక సంఘం రెండవ పాలకవర్గం చైర్మన్‌గా మంగళవారం ఆయన ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ 12వ వార్డు ప్రజలూ పోచంపల్లి పట్టణ ఓటర్లు మ్యాజిక్ ఫిగర్ వచ్చేలా కౌన్సిలర్లను గెలిపించి మద్దతు తెలిపి ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. తనకు సంపూర్ణ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ, ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని వారి ప్రజా పాలనలో తన వంతుగా బాధ్యతగా పోచంపల్లి మున్సిపాలిటీ ప్రతి వార్డును పట్టణాన్నీ సంక్షేమం అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే తన ధ్యేయమన్నారు.

## మహిళ సమాఖ్య భవనాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణంలో 4, కొల్ ముంతల్‌పహాడ్, దోనియాల , పెండ్లిపాకుల గ్రామాలలో సోమవారం గ్రామ మహిళ సమాఖ్య భవనాలకు ఎంపిడివో స్వర్ణలత, ఏపిఎం యాదయ్య, పిఆర్ ఏఈ ఇందిరలు ఆయా గ్రామ సర్పంచ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపిడివో స్వర్ణలత మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పసునూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ సరస్వతి రవినాయక్, ఉప సర్పంచ్ పద్మ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు డాకునాయక్, సిసి రాజేశ్వరి, మహిళా సంఘాల అధ్యక్షులు ధనమ్మ పాల్గొన్నారు.

## శివాలయ మొదటి వార్షికోత్సవం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని శివాలయ మొదటి వార్షికోత్సవం, మహా శివరాత్రిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ ప్రసాద్, సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకొని కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దాత శేశగిరిరావు పంతులు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రామచంద్రు, మాజీ ఎంపిపి వేణుగోపాల్, శ్రీను, నాగరాజు, బాలరాజు, భాస్కర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల నియామకం

**ప్రజాపక్షం/గుండాల;** డిజిటల్ పంట సర్వేకు తాత్కాలిక పద్ధతిలో వాలంటీర్ల నియమించనున్నట్లు వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ డిజిటల్ సర్వేకు సంబంధించి బిఎస్సీ అగ్రికల్చర్ లేదా డిగ్రిలో సైన్స్ సబ్జెక్ట్ చదివిన వారు లేదా ఇంటర్ మీడియట్ చదివిన వారు అర్హులు. వాలంటీర్లుగా నియమించబడే వారికి ఆండ్రాయిడ్ ఫోన్, ఫోన్ ద్వారా ఆప్‌ను సమన్వయం చేసే పరిజ్ఞానం, స్థానికత కలిగి ఆసక్తి ఉన్న వారు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపార్రు. సమాచారానికి 63009874 67కు సంప్రదించాలని తెలిపారు.



## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీనాగలింగేశ్వర స్వామి దేవస్థానం నందు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, సిపిఎం గ్రామ కార్యదర్శి జంగాల పుల్లయ్య మాట్లాడుతూ మహాశివరాత్రి వంటి పుణ్యదినాల్లో నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమాలు సేవా భావానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అమరబోయిన శ్రీను, యర్రం శంభిరెడ్డి, దేవాలయ చైర్మన్ నెమ్మోజు రామాచారి, గంధం నాగేశ్వరరావు, గోపాలరెడ్డి, సత్యనారాయణ, నాగరాజు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారాని కృషి



**ప్రజాపక్షం/మోతె :** గ్రామాలలో మౌళిక సమస్యల పరిష్కారం కోసం ప్రతివార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపిడిఓ తిప్పని ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీశక్తి భవన్‌లో జరిగిన వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క సభ్యులు నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. త్రాగునీటి సమస్యలు, వీధి దీపాల సమస్యలతోపాటు గ్రామంలో ఏ మూల పారిశుద్ధ్యం లోపించిన గ్రామ కార్యదర్శి దృష్టికి తెచ్చి వెంటనే సమస్య లేకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రాము వెంకన్న, ఆయా గ్రామాల వార్డు సభ్యులు వీరబాబు, రమేష్ పాల్గొన్నారు.

## ఫిఫ్త్ ఇంటర్నేషనల్ చాంఫియన్‌షిప్‌లో పెరల్స్ ఇన్ఫినిటి విద్యార్థుల మోడల్స్ ఘన విజయం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని పెరల్స్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఫిఫ్త్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో కరాటే, తైక్వాండో విభాగాల్లో ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రౌన్ మోడల్స్ సాధించి పాఠశాలకే కాకుండా పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు విజయోత్సవంతో నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎస్‌వోడిసి ప్రకాశ్ మాట్లాడుతూ యుద్ధకళలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యాన్ని పెంపోందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎంపిక పీటముడి ఎట్టకేలకు అదిష్టానం విప్పింది. కోదాడ పీఠంపై మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు కు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లు అంగీకారం తెలుపుతూ కూర్చోబెట్టారు. గత రెండు రోజులుగా హైద్రాబాద్ లోని క్యాంపులో పోటీల్లో ఉన్న అభ్యర్థులందరికి సమన్వయం చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎర్నేని వెంకటరత్నంబాబు ఆపార రాజకీయ అనుభవం, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లు గుర్తించారు. కాగా ఎర్నేని వెంకటరత్నం బాబు తమకు ఈ అవకాశం ఇచ్చిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలతో పాటు స్థానిక నాయకులకు, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

లాంచనప్రాయంగా చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక

చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు క్యాంపు నుండి కౌన్సిలర్లతో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి బస్సులో కోదాడ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ఎన్నిక పూర్తి అయ్యే వరకు ఉండి మున్సిపాలిటి చేజారకుండా కృషి



చేశారు. కాగా లంచాన ప్రాయంగా జరిగిన ఎన్నికల్లో చైర్ పర్సన్‌కు కౌన్సిలర్ కందుల కోటేశ్వర రావు ప్రతిపాదించగా, కౌన్సిలర్ షఫి బలపర్చారు. వైస్ చైర్మన్‌కు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, కౌన్సిలర్ షాబుద్దీన్ బలపర్చారు. మొత్తం 35 మంది కౌన్సిలర్లలో పోటీ లేకపోవడంతో ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు చైర్‌పర్సన్‌గా, దేవరపల్లి మల్లేశ్వరి వైస్ చైర్మన్‌గా లాంచనప్రాయంగా ఎన్నికయ్యారు. ఆర్డీవో సూర్యానారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా చైర్మన్‌గా ఎన్నికైన కుసుమ, వైస్ చైర్మన్ మల్లేశ్వరి లను నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ పాలనను ప్రజలు ఆదరించారు




**ప్రజాపక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపట్ల ప్రజలు సంతృప్తి చెంది మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని ఆదరించారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార అనంతరం సోమవారం పాలక వర్గ సభ్యులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన బిఆర్ఎస్‌కు నేడు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి సహకారంతో అధిక నిధులు తెచ్చి సూర్యాపేట మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తమ పార్టీపై నమ్మకం ఉండడంతోనే సూర్యాపేట మున్సిపాలిటిలోని 48 వార్డుల్లో 31 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లను ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు. ఇండిపెండెంట్‌గా గెలిచిన మరో ముగ్గురు సభ్యులు కూడా కాంగ్రెస్‌కే మద్ధతు తెలిపారని చెప్పారు. నూతనంగా చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి చైర్‌పర్సన్‌గా నియామకం చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లాతోపాటు పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌గా వెంకటరెడ్డి

### వైస్ చైర్మన్‌గా సందీప్‌రెడ్డి

### చైర్మన్ ఎన్నిక నిర్వహించిన ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ డి.శిరిష

### చైర్మన్ ఎన్నికకు హాజరైన నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో గల నేరేడుచర్ల మున్సిపాలిటిలోని 15వ వార్డులలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్9, బిఆర్ఎస్ 5, బిఆర్ఎస్ మద్దతు జనసేన1 వార్డులో అభ్యర్థులు గెలుపొందిన విషయం విధితమే. సోమవారం గెలుపొందిన కౌన్సిలర్లతో ఎన్నికల స్పెషల్ అధికారి, సూర్యాపేట జిల్లా జడ్పి సిఇవో డి. శిరిష ఎన్నికైన కౌన్సిలర్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మద్యాహ్నం 12.30కు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఆ సమయంలో బిఆర్ ఎస్, జనసేన సంబంధించిన కౌన్సిలర్లు వెళ్లిపోయిన కోరం ఉండడంతో ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్ అభ్యర్థిగా కొణతం వెంకటరెడ్డి నామినేషన్ వేశారు. ఆయనకు 6వ వార్డు కౌన్సిలర్ నూకల సందీప్‌రెడ్డి ప్రతిపాదించగా 12వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలీం మమహ్మద్ బలపర్చారు. చైర్మన్ అభ్యర్థికి ఒకే నామినేషన్ వేయడంతో చైర్మన్ ఎన్నిక పూర్తి కాగానే వెంటనే వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. వైస్ చైర్మన్ పదవికి 6వ వార్డు కౌన్సిలర్ నూకల సందీప్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఆయనకు ఆయన పేరును 4 వార్డు కౌన్సిలర్ కొణతం మంజుల ప్రతిపాదించగా, 13వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య బలపర్చారు. ఈ పదవి కూడా ఒకే నామినేషన్ రావడంతో ఇద్దరు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల్లో మున్సిపాలిటిలో ఎక్స్ ఫిషియో ఓటు హక్కు పొంది న నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఇరువురిని ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ఎంపి రఘువీర్‌రెడ్డి బోకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## హాలియా మున్సిపల్ చైర్మన్‌గా చింతల చంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం





**ప్రజాపక్షం/హాలియా:** అందరూ ఊహించినట్టుగానే హాలియా ము న్సిపల్ చైర్మన్‌గా చింతల చంద్రారెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం హాలియా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక,కౌన్సిలర్ల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని డిఆర్‌డిఏ పీడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 12 మంది కౌన్సిలర్లు ఉన్న హాలియా మున్సిపాలిటీలో 11 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయగా మూడవ వార్డ్ కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి ఒక్కరు మాత్రమే ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదు. పార్టీ నిర్ణయించిన విప్పును తిరస్కరించకుండా సభ్యులంతా అధిష్టానం చెప్పిన అభ్యర్థి పేరే ఏకగ్రీవంగా ఆమోదించారు.పార్టీ అధిష్టానం హాలియా మున్సిపాలిటీ చైర్మన్‌గా చింతల చంద్రారెడ్డిని,వైస్ చైర్మన్‌గా గౌని రాజా రమేష్ యాదవ్‌ల పేర్లను ప్రతిపాదించారు. దీనిపై సభ్యులంతా ఆమోదం తెలపడంతో ఎన్నికల అధికారి డిఆర్‌డిఏ పిడి శేఖర్ రెడ్డి సభ్యుల చేత, చైర్మన్,వైస్ చైర్మన్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మొదట కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, అనంతరం వైస్ చైర్మన్‌గా గౌని రాజ రమేష్ యాదవ్‌లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, వెంపటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మున్సిపల్ చైర్మన్‌గా పందిరి గీత





**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ పందిరి గీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికతో పాటు 12 మంది కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. జనరల్ మహిళ స్థానానికి రిజర్వ్ చేయబడిన చైర్మన్ స్థానానికి పందరి గీతను 6వ వార్డు సభ్యులు జెరిపోతుల సత్యనారాయణ ప్రతిపాదించగా, 9వ వార్డు సభ్యులు ఏర్పుల పరమేశం బలపర్చారు. వైస్ చైర్మన్ స్థానం కోసం 5వ వార్డు కౌన్సిలర్ గుండెబోయిన శ్రీలక్ష్మి ని 8వ వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్ ప్రతిపాదించగా , 11వ వార్డు కౌన్సిలర్ మునగాల సందీపా బలపర్చింది. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం 11.00 గంటలకు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల జరిగింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన 9 మంది, బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు, స్వతంత్ర్య 1, మొత్తం 12 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సతీష్‌కుమార్ వ్యవహరించారు. పూర్తి పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నిక కార్యక్రమం సజావుగా పూర్తి అయ్యింది.

## మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌గా గడ్డం స్వప్న సోమనసయ్య

### వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న గుప్తా



**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 6వ వార్డు కౌన్సిలర్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్న గుప్తా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి జి.సురేష్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌గా కౌన్సిలర్ గడ్డం స్వప్నను పన్నాల శ్రీవిద్య ప్రతిపాదించగా, గనగాని శైలజ బలపరిచారు. వైస్ చైర్మన్‌గా కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్నగుప్తాను కారుపోతుల వెంకన్న ప్రతిపాదించగా, బీసు శ్రీకాంత్ బలపరిచారు. బరిలో ఎవరు లేకపోవడంతో వీరిద్దరిని చైర్మన్, వైస్ చైర్మన్‌గా ప్రకటించారు. అనంతరం ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలు అందచేశారు

## అటెండర్‌గా చేసిన చోటే గిర్దావర్‌గా విధులు

**ప్రజాపక్షం/పాలకవీడు:** మండల రెవిన్యూ కార్యాలయంలో ఆఫీస్ సిబ్బందిగా నాలుగు సంవత్సరాల పాటు సేవలందించి, తన ఉన్నత విద్యా అర్హతతో ప్రమోషన్‌పై హుజూర్‌నగర్ ఆర్డీవో ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి, ప్రమోషన్‌పై సీనియర్ సహాయకులుగా కోదాడ ఆర్డీవో ఆఫీస్‌లో పనిచేస్తూ డిప్యూటేషన్‌పై తాను ఆఫీస్ బాయ్‌గా పనిచేసిన పాలకవీడు రెవిన్యూ కార్యాలయంలో గిర్దావర్‌గా విధుల్లో చేరారు. అటెండర్ నుంచి అధికారి కావడానికి తన విద్యార్హతే కారణమని, విధి నిర్వహణలో స్వార్థ, రాగ, ద్వేషాలు లేకుండా ప్రజలకు సేవలందిస్తానని మనోరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా గిర్దావర్‌ను పలువురు అభినందించారు.

## హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెల్లి రవి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన గెల్లి రవిని నియమిస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గెల్లి రవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు గుడిపాటినర్సయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరితగా బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా ఉంటానని, బడుగు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు గెల్లి రవికి శుభాకాంక్షలు తెలిపారు.

## నా గెలుపు ప్రజా ఆశీర్వాదమే

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వైస్ చైర్మన్‌గా తన గెలుపు ప్రజల ఆశీర్వాదమేనని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తనకు బాధ్యతగా ఈ పదవి అప్పజెప్పిందని వైస్ చైర్మన్ గా ఎన్నికైన కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పదవి మంగళవారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఆమె మాట్లాడుతూ 10వార్డు ప్రజలు తనకు జిల్లాలోనే అత్యధికంగా 629 మెజారిటీ ఇచ్చి గెలిపించిన ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. వార్డులోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపించి అభివృద్ధిలో భాగస్వాములవుతామని ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పోచంపల్లి పట్టణ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల పరిధిలో గల 33/11 కెవి అర్వపల్లి సబ్‌స్టేషన్‌లో వేసవి కార్యాచరణ పనుల్లో భాగంగా మంగళవారం (నేడు) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారి వాసా శ్రీకాంత్ అన్నారు. అంతరాయం కలుగు గ్రామాలు అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్లపాడు, పర్సాయిపల్లి, బొల్లంపల్లి, సీతారామపురం, కొత్తగూడెం, తుంగగూడెం గ్రామాలకు అంతరాయం కలుగును. అలాగే 33/11 కెవి అడివెంల సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు కూడా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల, మాటూరులోని పల్లె దవాఖానాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఓపికి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో డాక్టర్, మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని హాజరు రిజిస్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీలో భాగంగా మాటూరు పల్లె దవాఖానలో అనధికారిక విధులకు గైర్హాజరు అయిన ఎంపిహెచ్ ఏ.విజయరాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారని, ఏమీ సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మల్లప్ప స్వామి కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండల పరిధిలోని రాజవరం గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఇరుకు కొండల మధ్యన పురాతనంగా వెలసిన శ్రీ మల్లప్ప స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు,ఈ కళ్యాణ మహోత్సవాన్ని మల్లప్ప స్వామి కమిటీ ఆహ్వాన మేరకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,కెవి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేసి సాంప్రదాయ బద్ధంగా కన్నుల పండుగగా వేద పండితులు మంత్రోచనాలు మధ్యన అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. మహిళలచే కోలాట పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీరావత్ ముని నాయక్ ఆస్ట్రేలియా,మాజీ ఎంపీపీ అల్లి నాగమణి,పెద్దిరాజు,మల్లప్ప స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ బొల్లంపల్లి రమణ రాజు,గ్రామ సర్పంచ్ ఉల్లిగొండ్ల వెంకటయ్య,ఉప సర్పంచ్ చౌడబోయిన పుష్పలత,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 23న మిర్యాలగూడలో నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని బంజారా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో బంజారా సోదరులు నడవాలని కోరారు. తండా, గిరిజన వాడల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, నాగునాయక్, రవితేజనాయక్, మానియానాయక్, హాతీరాంనాయక్, సర్పంచ్‌లు శంకర్‌నాయక్, రవినాయక్, ఉద్యోగ సంఘం నాయకులు మాలోతు దశరథ్‌నాయక్, ధర్మానాయక్, తిరుపతినాయక్, కృష్ణకాంత్‌నాయక్, సైదులునాయక్, మక్లానాయక్, భీమ్లానాయక్, జనార్దన్‌నాయక్, బాబునాయక్, శ్రీనునాయక్, రవీందర్‌నాయక్, శ్రీహరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో మైనార్టీలకు అన్యాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపాలిటీలో మైనార్టీలకు జరిగిన తీవ్ర అన్యాయం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుందని జమియతే ఉలేమా రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ఎహ్సానుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో ఏడుగురు కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించగా ఏ ఒక్క ముస్లిం మైనార్టీ కౌన్సిలర్‌కు వైస్ చైర్మన్ పదవి, ప్రాధాన్యత కల్పించ లేదని ఆరోపించారు. ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా మిర్యాలగూడ మున్సిపాలిటీలో ముస్లిం మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

## శివపార్వతుల కల్యాణం

**ప్రజాపక్షం/త్రిపురారం :** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ గౌరీ శంకర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివపార్వతుల ఆధ్యాత్మిక మహోత్సవం భక్తులు హృదయాలను అలరించింది. గ్రామ చరిత్ర లోనే అత్యంత వైభవంగా అపూర్వ భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది.సోమవారం గౌరీ శంకర స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధ లా నడుమ నిర్వహించారు. తలంబ్రాలు మంగళ నిరాజనం మంత్రపుష్పాలు తీర్థ ప్రసాద వినియోగం వంటి పూజా కార్యక్రమా లు భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించా యి. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాపగంటి సుమ్మగిరి,జితేందర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.





## ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీజన బాలమణి, వైస్ చైర్మన్‌గా అంగిడి అంజనేయులు

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీజన బాలమణి ఏకగ్రీవ ఎన్నిక.వైస్ చైర్ పర్సన్ అంగిడిఆంజినేయులు ఏకగ్రీవం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్లు బీజని బాలమణి నిచైర్మన్ అభ్యర్థి గా ప్రతి పాదించన 12వ వార్డు కౌన్సిలర్ జెట్ట నీరజ చైర్మన్‌గా బలపరిచిన 2 వ వార్డు కౌన్సిలర్ వానరాసి మరియమ్మ...

చైర్మన్ కు ఒకే ఒక నామినేషన్ రావడం తో ఏకగ్రీవం గా చైర్మన్ గా ఎన్నికైన బీజని బాలమణి...

వైస్ చైర్మన్ అభ్యర్థి గా అంగిడి ఆంజినేయులు ప్రతి పాదించిన 9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజినేయులు వైస్ చైర్మన్‌గా అంగిడి ఆంజనేయులును బలపరిచిన 11వ వార్డు కౌన్సిలర్ జుకంటి సంపత్.

## సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** కీర్తిశేషులు జెన్నాయికోడె అమ్మ తమ్మ శంకరయ్య స్మారకార్థం వారి కుమారులు మాజీ నేతాజీ యువజన మండలి అధ్యక్షులు జె.యుగంధర్ , మాజీ సర్పంచ్ జె.నగేష్ సహకారంతో నేతాజీ యువజన మండలి, శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా మండల స్థాయి పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాఠశాలలతో పాటు ఇతర పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులతో పాటు పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, నేతాజీ యువజన మండలి, శివాజీ యూత్ అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, మజ్జిగ నరేష్, కార్యదర్శులు యాస మహేందర్ రెడ్డి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/మోత్కూర్ :** మున్సిపల్ ఎన్నికలలో 12 వార్డులలో గెలుపొందిన 8 మంది కాంగ్రెస్, ముగ్గురు బిఆర్ఎస్, ఒక్క స్వతంత్ర అభ్యర్థి సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. 1వ వార్డు పల్లెర్ల వెంకన్న (కాంగ్రెస్), 2 వ వార్డు కురిమిళ్ళ ప్రమీళ్ల (కాంగ్రెస్),3వ వార్డు సుల్తాన్ స్వామి(బిఆర్ఎస్),4వ వార్డు కొండ శోభ (బిఆర్ఎస్), 3వ వార్డు సుల్తాన్ స్వామి(బిఆర్ఎస్), 5వ వార్డు మొగుళ్ళ అనురాధ (స్వతంత్ర), 6 వ వార్డు గద్దం స్వప్న(కాంగ్రెస్), 7 వ వార్డు గనగాని శైలజ (కాంగ్రెస్), 8వ వార్డు పన్నాల శ్రీవిద్య (కాంగ్రెస్), 9వ వార్డు బీసు శ్రీకాంత్ గౌడ్ (కాంగ్రెస్), 10 వ వార్డు నల్ల మధు(బిఆర్ఎస్),11వ వార్డు కారుపోతుల వెంకన్న (కాంగ్రెస్), 12వ వార్డు మెంట రమణ (కాంగ్రెస్) చేత అధికారి సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. మీ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ నూతన కౌన్సిలర్లను సన్మానించి అభినందించారు.

## వైభవోపేతంగా రుద్ర హోమం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలోని చిన్ననారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని శివలింగాపురంలో శ్రీపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వదినం పునస్కరించుకొని ఉత్సవాలను ఆలయ నిర్వాహకులు దేవుడు నరసింహా ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉత్సవాలలో భాగంగా బ్రహ్మస్థానంలో ఉన్న చెర్వుగట్టు రవి స్వామి ఆధ్వర్యంలో రుద్ర హోమం నిర్వహించారు.అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం,రాత్రి పల్లకి సేవ తదనంతరం లింగోద్భవ సమయంలో పంచామృత అభిషేకాలు,అగ్ని గుండాల కార్యక్రమంను దిగ్విజయంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ మెరుగు అనిత, చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణ, నాయకులు సట్టు సత్తయ్య,గడుసు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.



## అంత్యక్రియలో పాల్గొన్న యానాల దామోదర్‌రెడ్డి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మర్యాల గ్రామంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు పిట్టల శంకర్ మాతృమూర్తి పిట్టల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొని నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ, జిల్లా కార్య వర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్య దర్శి అన్నెమైన వెంకటేశం, సహాయ కార్యదర్శి ఎనగల రాజప్ప, తుమ్మల జాంగిర్, మైలారం నర సింహా, పిట్టల శివ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నిలుపుతా

**ప్రజాపక్షం/దేవరకొండ;** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ సహకారంతో దేవరకొండ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నూతనంగా దేవరకొండ మున్సిపాలిటి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పున్న శైలజ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం దేవరకొండ మున్సిపాలిటి కార్యాలయంలో చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 20వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలుపొంది, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ ఆశీర్వాదంతో మెజార్టీ సభ్యుల సహకారంతో ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్మన్‌గా నన్ను ఆశీర్వదించడం శుభపరిణామం అని, దేవరకొండప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని, బాధ్యతను మర్చిపోకుండా పనిచేయనున్నట్లు ఆమె తెలిపారు.

## హుండీ ఆదాయం రూ.13 లక్షలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలోని చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలను ఆలయ ఈవో మోహన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మహాశివ రాత్రి పర్వదినంను పురస్కరించుకొని భక్తులు స్వామివారికి రుద్రాభిషేకములు,లింగోద్భావ సమయంలో అభిషేకములు, ప్రసాద విక్రయాల ద్వారా రూ.6,5,160 రూపాయలు, ప్రత్యేక దర్శనం ద్వారా 2.77లక్షలు,మూడు గుండ్ల టికెట్ల ద్వారా 316,510, అర్జీత సేవల ద్వారా 1,29,902 మొత్తంగా రూ. 13,38,772 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు.

## సిమెంట్ సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం గుజ్జ వానికుంట తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు రాలు గుగులోతు ప్రమీల రాజేందర్ నాయక్ కుటుంబానికి సర్పంచ్ గుగులోతు దూప్ సింగ్ నాయక్ స్వంత ఖర్చుతో 10 బస్తాల సిమెంటును అందజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, ఆర్థిక ఇబ్బందుల వల్ల నిర్మాణం ఆగిపోకూడదనే ఉద్దేశంతో తన వంతు చిన్న సాయంగా సిమెంటును అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల ప్రక్రియ



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** జిల్లాలో ఒక మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించిన మేయర్, డిప్యూటీ మేయర్,చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. సోమవారం నల్లగొండ నగర మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేట్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ ల ప్రమాణస్వీకారం సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధ ప్రక్రియను కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి దశలోనూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అయన పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి,అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.చట్టవిరుద్ధంగా గుంపులు గుమికూడడం, నినాదాలు చేయడం, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలను పూర్తిగా నిషేధించి శాంతి భద్రతలను కాపాడినట్లు వివరించారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం కూడా పరిస్థితులను సమీక్షిస్తూ ఎటువంటి శాంతి భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పది



**ప్రజాపక్షం/మునుగోడు:**అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,రియాల్టర్ ముచ్చపోతుల శ్రీనివాసులు దంపతులు ఆధ్వర్యంలో ఈఅన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు పున్న కైలాష్ నేత స్వయంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నర్సింహా,ఆలయ కమిటీ ఛైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి,యడవల్లి సురేష్,యాసరని శ్రీను,శ్రీరామోజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధలతో సాగింది.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మున్సిపాలిటి నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి, దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌ల అధ్యక్షతన ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. 12 మంది కాంగ్రెస్, 6 బిఆర్ఎస్, 1 బిజెపి, 1 ఇంటిపెండెంట్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా జూవేరియా తబుసుమ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో

1వ వార్డు గుండాల పద్మ అంజయ్య (బిజెపి)
2వ వార్డు పొట్ట మురళి (బిఆర్ఎస్)
3వ వార్డు అంకూరి సుమలత రాజేష్(కాంగ్రెస్)
4వ వార్డు ఎండి. రైస్ (కాంగ్రెస్)
5వ వార్డు నేనావత్ శ్రీకన్య (కాంగ్రెస్)
6వ వార్డు ఎండి. యూనుస్ (కాంగ్రెస్)
7వ వార్డు హనుమంతు సాయిచంద్రగౌడ్ (కాంగ్రెస్)



8వ వార్డు కేతావత్ అజయ్ చంద్ర (కాంగ్రెస్)
9వ వార్డు ముత్యాల చంద్రకళ (బిఆర్ఎస్)
10వ వార్డు గుద్దేటి మాధవి సత్యం (కాంగ్రెస్)
11వ వార్డు ఎస్‌కే నవీన్ (కాంగ్రెస్)
12వ వార్డు బిజిలి అంకులమ్మ (కాంగ్రెస్)
13వ వార్డు పులిజాల భవాని జాన్(బిఆర్ఎస్)
14వ వార్డు గాజుల సావిత్రి మురళి(కాంగ్రెస్)
16వ వార్డు కేతావత్ రూప్లానాయక్ (బిఆర్ఎస్)
17వ వార్డు పొట్ట మధు (బిఆర్ఎస్)
18వ వార్డు వీరమోని అంజిగౌడ్ (బిఆర్ఎస్)
19వ వార్డు తాళ్ల శ్రీధర్‌గౌడ్ (స్వతంత్ర)

## చెరువులు,కుంటల్లో ఆక్రమణలను గుర్తించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అన్ని మున్సిపాలిటీలు,జిల్లా కేంద్రంతో సహా చెరువులు,కుంటల్లో ఆక్రమణలను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని చెరువులు, కుంటలలో ఆక్రమణలు ,కలుషిత వ్యర్థాలపై ఇరిగేషన్,రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో సంయుక్త సమీక్ష నిర్వహించారు.ముందుగా అందరు మున్సిపల్ కమిషనర్లు అలాగే ఇరిగేషన్ అధికారులు వారి వారి పరిధిలోని ప్రభుత్వ చెరువులు, కుంటల్లో ఏమైనా ఆక్రమణలు ఉన్నట్లయితే గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వారం రోజుల్లో నివేదిక పంపించాలని ఆదేశించారు. అలాగే ఆయా చెరువులు, కుంటలలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్లగొండఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి,దేవరకొండ రమణా రెడ్డి,జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నాగార్జున, ఇతర ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ఓటర్లను డబ్బు మద్యంతో ప్రలోభ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి 6వ వార్డు ప్రత్యర్థి కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లను డబ్బు, మద్యంతో ప్రలోభ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 6వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కొంక లావణ్య లక్ష్మీ నారాయణ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి కుముదినికి వినతి పత్రాన్ని సమర్పించారు. 11న జరిగిన మున్సిపల్ పోచంపల్లి 6వ వార్డు కౌన్సిల్ అభ్యర్థి ఏజెంట్ ఓటర్లకు డబ్బులు పంపిణీ చేశారని పేర్కొన్నారు. దానితో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. డబ్బుల పంపిణికి సంబంధించి మా దగ్గర మొబైల్ విడియో సాక్ష్యం ఉన్నదని తెలిపారు. కావున ఎన్నికల చట్ట ప్రకారం అతనిపై తీసుకోవాలని కోరారు. 6వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి అనుచరులు ఓటర్లకు డబ్బులు పంపిణి చేసి ఎలక్షన్‌లో గెలుపొందారు. డబ్బుల పంపిణికి సంబంధించి మా దగ్గర మొబైల్ వీడియో ప్రత్యక్ష సాక్ష్యాలు ఉన్నట్లుగా తెలిపారు. విచారణ చేసి ఎన్నికల నిబంధనలు పాటించకుండ అక్రమంగా ఓటర్లను ప్రలోభ పెట్టి గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయగలరని కోరినట్లు తెలిపారు.

## నేడు బీబీనగర్‌కు చేరుకొన్న అఖండ జ్యోతి పాదయాత్ర

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బర్కత్పురా యాదగిరి భవనం వద్ద శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రారంభించనున్న అఖండ జ్యోతి పాదయాత్ర ప్రారంభమై నేడు బీబీనగర్ చేరుకోనున్నట్లు నిర్వాహకులు కాసుల సత్యనారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అఖండ జ్యోతి పాదయాత్రకు మండల కేంద్రంలో గల బాంబినో పరిశ్రమ యాజమాన్యం అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

## శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని మహదేవ్పూర్ గ్రామంలో గల శ్రీ అక్కన్న మాదన్న పురాతన దేవాలయంలో సోమవారం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా భక్తుల కరతాల ధ్వనుల మధ్య భాజ భాజంత్రీలతో వేద పండితుల మంత్రోచ్ఛరనలతో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండం అనిత ప్రభాకర్ మాట్లాడుతూ కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శివారెడ్డి, ఆకుల ప్రభాకర్, ఆకుల శ్రీనివాస్, వేద పండితులు శ్రీమన్నారాయణ, ఆచార్యులు కందాడి రవణమ్మ పాల్గొన్నారు.

## మళ్లీ కౌన్సిలర్లుగా ఆ ‘ముగ్గురు’







**ప్రజాపక్షం/హాలియా:** కొత్తగా ఏర్పడిన హాలియా మున్సిపాలిటీ లో నూతన పాలక వర్గంలో ఆముగ్గురు మళ్లీ మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు. గత మున్సిపాలిటీలో కౌన్సిలర్లు గా ఉన్న ఆముగ్గురు తిరిగి ప్రస్తుత పాలకవర్గంలోనూ గెలిచి కౌన్సిలర్ లుగా ఎన్నిక కావడం గమనార్హం.2019లో కొత్తగా ఏర్పడింది హాలియా మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో చింతల చంద్రారెడ్డి,దేపావత్ ప్రసాద్ నాయక్,పిల్లి చంద్రకళలు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు.వారి పదవి కాలం ముగిసిన తర్వాత ప్రస్తుతం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోను ఆ ముగ్గురు తిరిగి పోటీ చేశారు. పోటీ చేసిన ముగ్గురిలో చింతల చంద్రారెడ్డి కౌన్సిలర్ గా ఎన్నికై ప్రస్తుతం హాలియా మున్సిపాలిటీ చైర్మన్ గా ఎంపిక కావడం గమనించదగ్గ విషయం. మిగిలిన వారిలో పిల్లి చంద్రకళ పదవ వార్డు కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,ప్రసాద్ నాయక్ తిరిగి ప్రజల ఆశీర్వాదం పొంది కౌన్సిలర్ లుగా ఎన్నికయ్యారు.



## మంత్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి చేరిక

**ప్రజాపక్షం/నల్లగొండ:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో ప్రముఖ రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నల్లగొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు,18వ డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీరాణి నాగరత్నం రాజు లకు మంత్రి కోమటిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరణంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజాహిత పాలన పట్ల విశ్వాసంతో పలువురు నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు.

## బాలమ్మకు సిపిఐ నాయకుల నివాళులు



**ప్రజాపక్షం/మునుగోడు** : సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మరబోయిన లాలయ్య తల్లి బొమ్మరబోయిన బాలమ్మ అనారోగ్యంతో మృతిచెందరు. సందర్భంగా సోమవారం సిపిఐ నాయకులు ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని ఆత్మీయంగా పరామర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పురి వెంకటేశ్వర్లు, గురుజ రామచంద్రం,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి,మండల కార్యదర్శి చాపల శ్రీను, చలి మెడ సర్పంచ్ బండమీది యాదయ్య,కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్,కంపే దుర్గయ్య,తిరందాస్ శ్రీనివాసులు,కుంభం లక్ష్మారెడ్డి, యాదయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా సంకేపల్లి రఘునందన్ రెడ్డి

### వైస్ చైర్‌పర్సన్‌గా గోవిందమ్మ





**ప్రజాపక్షం/తుంగతుర్తి (తిరుమలగిరి)** : తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్‌గా 14వ వార్డు నుండి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ చైర్‌పర్సన్‌గా 11వ వార్డు నుండి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన ఏల్సోజు గోవిందమ్మ ఎన్నికయ్యారు. మున్సిపాలిటిలో మొత్తం 15 వార్డులు ఉండగా 10 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా 5 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో తిరుమలగిరి మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ వశమైంది.

# అమరవీరులకు నివాళులు

### ఆపై ప్రమాణస్వీకారం...

### బిఆర్ఎస్‌కు బూడిగ జంగాల ఆ(డ)ణిముత్యం





**ప్రజాపక్షం/హాలియా:** భీకరంగా వీచిన కాంగ్రెస్ గాలిలో దాదాపు అన్ని స్థానాలు కోల్పోతారు అనుకున్న బిఆర్ఎస్ కు ఎడారిలో ఒయాసిస్ ల కనిపించింది ఒక ఆ(డ)ణిముత్యం కడమంచి ప్రమీల.జనరల్ స్థానంలో పేరు ప్రఖ్యాతలు ఉన్న ఒక బలమైన ప్రత్యర్థిపై బూడిగ జంగాల కుటుంబం నుంచి అనుకోకుండా తెరపైకి వచ్చింది ఆమహిళ.హాలియా మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో ఒక బలమైన కాంగ్రెస్ ప్రత్యర్థిని మట్టి కరిపించి భళా అనిపించింది ప్రమీల.గెలవడానికి పట్టుదల..సంకల్పం..కావాలే తప్ప ధన బలాలు కాదని నిరూపించింది.హాలియా మున్సిపాలిటీలో దాదాపు అన్ని వార్డులు కోల్పోతాము అనుకున్న దశలో తన పట్టు సడలక గెలుపు బాటను ఎలా వేసుకోవాలో మొక్కవోని దీక్షతో పట్టు పట్టి గెలుపు సాధించి ఔరా అనిపించడంతో పాటు అసలు ప్రాతినిధ్యమే ఉండదు అనుకున్న బిఆర్ఎస్ పార్టీకి కౌన్సిల్లో అడుగుపెట్టి బిఆర్ఎస్ పార్టీకి ఊపిరి పోసింది. హాలియాలోని సాయి ప్రతాప్ నగర్ ప్రాంతంలో గల బుడగజంగాలు ఈసారి తమకు కౌన్సిలర్ అభ్యర్థి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలంటూ పార్టీలను వేడుకున్నారు.కానీ పలు నాటకీయ పరిణామాల మధ్య బిఆర్ఎస్ పార్టీ నుంచి బీఫాం పొందిన కడమంచి ప్రమీల రాజకీయం అంటే తెలియకుండానే బలమైన ప్రత్యర్థికి పోటీగా నిలబడింది.గెలుపుపై ఆశలు వదులుకున్న తరుణం నుంచి గెలిచి చూపించే వరకు ఒకే మాటపై కట్టుబడి బుడిగజంగాలు వారు అనుకున్నది సాధించారు.సోమవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా మొదటిసారి కౌన్సిల్ సమావేశంలో అడుగుపెట్టబోతున్న బుడగజంగాలు మొదట తెలంగాణ కోసం అమరులైన వారి స్మారకార్థం నిర్మించిన అమరవీర స్తూపం వద్ద అమరులకు నివాళులర్పించి ర్యాలీగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు.తమ ఆడబిడ్డ మొదటి సారి కౌన్సిల్లో అడుగుపెట్టబోతున్న సందర్భంగా జంగాలు లు కాసింత ఉద్వేగానికి గురై పలువురి అభిమానాన్ని పొందారు.



## గొప్పయోధుడు ధర్మభిక్షం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎంపీ, బొమ్మగాని ధర్మ బిక్షం 104వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడం ప్రతి ఒక్కరీ బాధ్యతని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు వీరమల్ల యాదయ్య, బత్తిని మల్లేష్ గౌడ్, మోగుదాల సత్తయ్య, పాలకూరల యాదయ్య, పట్నం బాలయ్య, బొమ్మగాని చంద్రయ్య, మాధగోని బాలరాజ్, బద్దం యాదయ్య, కార్తీక్, నవీన్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం)** : మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ జయంతినీ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల గీతా పనివారాల సంఘం సెక్రటరీ బత్తిని నరేష్ గౌడ్, గీతా పనివారాల సంఘం మండల అధ్యక్షులు దుర్గపతి నరసయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు పాల్గొన్నారు.



# సమన్వయంతో జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేయాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణ,గ్రామీణ స్థానిక సంస్థలకు నూతనంగా పాలకవర్గం కొలువుతీరినందున ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించిన అధికారులను,సిబ్బందిని ఆయన అభినందించారు.హై కోర్ట్, ఎస్‌సి,ఎస్‌టి కమిషన్,మానవ హక్కుల కమిషన్,లోకాయుక్తలలో పెండింగ్‌లో ఉన్న కేసులను శాఖల వారీగా చదివి వాటికి వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని,కోర్ట్ కేసులను డిస్పోషల్ చేస్తే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు.డిఆర్‌డిఓ,మెప్మా పి డి అలాగే ఎల్‌డిఎం లు సమన్వయంతో ఇందిరా మహిళా శక్తి లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని చేప్పారు.మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆర్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను హౌసింగ్ శాఖకు అప్పగించి వాటిని లబ్ధిదారులకు పంపిణి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 33 జిల్లా అధికారులకు 49,మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచవద్దనిఈ సందర్బంగా కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు ప్రజావాణి

# గడగడలాడించిన 'గండూరి'

### నాడు బిఆర్ఎస్‌ను... నేడు కాంగ్రెస్‌ను...

### మున్సిపల్ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు విజయం

### ఒకసారి కారు గుర్తుపై...

### రెండు సార్లు స్వతంత్ర అభ్యర్థిగా



**ప్రజాపక్షం/సూర్యాపేట :** తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త గండూరి రమేష్ మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలను గడగడలాడిస్తున్నాడు. నాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఒక ఆట ఆడుకున్న ఆయన నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కూడా తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓ ఆట ఆడుకున్నాడు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన అనంతరం నాటి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో తొలిసారిగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సూర్యాపేట పట్టణంలోని 18వ వార్డు నుండి టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి నాటి తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ రహీంపై 81 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తాను ప్రాతినిద్యం వహిస్తున్న 18వ వార్డు 38వ వార్డుగా మారడం రిజర్వేషన్ కూడా అనుకూలించకపోవడం, పార్టీ కూడా టిక్కెట్ నిరాకరించడంతో స్వతంత్ర అభ్యర్థిగా తన సతీమణి రాధికను కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకిదింపారు. పార్టీ అధిష్టానం ఎంత చెప్పినా అతను పోటీ నుండి తప్పుకోకపోవడంతో జగదీష్‌రెడ్డి అతని సతీమణిని ఎలాగైనా ఓడించాలని ప్రతిభపూనాడు. అతను ప్రచారం నిర్వహించకుండా తన ఇంటి చుట్టూ పోలీసు పహారా పెట్టి అడుగడుగునా అడ్డుకున్నాడు. అయినా ఎన్నికల్లో తన సతీమణి రాధిక బిఆర్ఎస్ అభ్యర్థి గాలి సుమతిపై 515 ఓట్ల మెజార్టీతో విజయ దుందభి మోగించింది. ఏ రాజకీయ పార్టీ వైపు చూడకుండా స్వతంత్ర కౌన్సిలర్‌గానే 5 సంవత్సరాల పాటు వార్డు ప్రజలకు సేవచేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ అభివృద్ధి పనులను పెద్దఎత్తున చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 7 డిసెంబర్ 2023న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్‌కు చెందిన నాటి మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణపై కాంగ్రెస్ అవిశ్వాసం పెట్టడంతో ఆ పార్టీకి దగ్గరయ్యాడు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో తన సతీమణి ప్రాతినిద్యం వహిస్తున్న వార్డు జనరల్ కావడంతో తిరిగి తాను కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు అతనికి టిక్కెట్ ఇవ్వకుండా హ్యాండ్ ఇచ్చారు. దీంతో షాక్‌కు గురైన ఆయన తన పట్టును నిలుపుకునేందుకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి 231 ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట కిషోర్‌పై ఘన విజయం సాధించారు. ఇదే వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎల్గూరి లక్ష్మి నరసింహ మూడో స్థానానికే పరిమితమయ్యారు. నేటి ఎన్నికల్లో పోటీ చేయాలంటే అంత ఆశామాషీ కాదు. లక్షాలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంది. మధ్య తరగతి కుటుంబానికి చెందిన గండూరి రమేష్ ఆర్థికంగా లేకపోయినా 38వ వార్డు ఓటర్లు ఆయనను అక్కున చేర్చుకొని వరుసగా తనను రెండు సార్లు, ఆయన సతీమణిని ఒక సారి కౌన్సిలర్‌గా గెలిపించారంటే అతనికి ఎంత ప్రజాబలం ఉందో ఇట్టే స్పష్టమవుతుంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి తనతో పాటు టిక్కెట్ ఆశించి భంగపడి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలబడి నలుగురు గెలుపొందగా ముగ్గురు కౌన్సిలర్ అభ్యర్థులు తిరిగి స్వంత గూటికి చేరారు. గండూరి రమేష్ ఒక్కడే తిరిగి ఆ పార్టీ వైపు చూడలేదు. పార్టీ పెద్దలు తిరిగి పార్టీలోకి రావాలని ఆహ్వానించినా అందుకు నిరాకరించడం ఆయన గుండె ధైర్యానికి నిదర్శనం.